ఏడిస్తే ఈశ్వరుడెం రాడు
ఒక్కసారినవ్విచూడు ఈర్ష్యతో
ఎంత మంది వస్తారో ఆ నవ్వును
పోగొట్టడానికి.

netisudiksha.online

నేటి సుదీక్ష
సమాజానికి సరైన దృక్పథం
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న నేటి సుదీక్ష దినపత్రికలో,బ్యూరో, మండలాల రిపోర్టర్గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.
సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 7288033333

హనుమకొండ సంపుటి 01 సంచిక 68 గురువారం ,జూలై 30, 2026 , పేజీలు - 4 వెల : 2.00 PRGI NO : TGTEL/26/A3170

### కాళేశ్వరం నుంచి నీటి చుక్క వాడకుండా

# అత్యధిక ధాన్యం పండించిన తెలంగాణ




**హైదరాబాద్, జులై 29** కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటి చుక్క కూడా వాడకుండా భారతదేశంలోనే అత్యధికంగా ధాన్యం పండించిన రాష్ట్రం తెలంగాణ అని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన బుధవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టిన వారం రోజుల్లోనే లీక్ అయిందన్నారు. ఈ విషయం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్కి కూడా తెలుసునని పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణారెడ్డి సహా అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పినా పట్టించుకోలేదని అన్నారు. సుమారు మూడేళ్లుగా నిరుపయోగంగా ఉన్న ప్రాజెక్టుకు రూ.16 వేల కోట్ల వడ్డీ రూపంలో కడుతున్నామని వివరించారు. కాళేశ్వరంపై బీఆర్ఎస్ పార్టీ పిచ్చి రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కానీ ఆ ప్రాజెక్ట్తో తాము అలాంటి రాజకీయాలు చేయడం లేదన్నారు.

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బాధ్యత లేకుండా మాట్లాడడం దురదృష్టకరమని అన్నారు. ఇసుకలో కాళేశ్వరం ఫౌండేషన్ వేశారని గుర్తు చేశారు. ఐఐటీ బాంబే ఆఫ్రి కంపెనీతో సాయిల్ టెస్ట్ చేయించామని పేర్కొన్నారు. బ్యారేజీలు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాయని.. అంటే అది ఓపెన్ చేస్తే ప్రజలకు ఏమైనా అయితే ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కక్కుర్తి, అసమర్థత వలన కాళేశ్వరం కూలిపోయిందని విమర్శించారు. అయితే కాళేశ్వరం విషయంలో తమకు రాజకీయ దురుద్దేశం లేదని స్పష్టం చేశారు.కాళేశ్వరం విషయంలో బిఆర్ఎస్ పార్టీ బూటకపు ప్రచారం చేస్తుందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్ నుంచి కన్నెపల్లి పంపు హౌస్కు18 కిలోమీటర్ల దూరం ఉందన్నారు. అన్నారం బ్యారేజ్కి రంధ్రాలు ఉన్నాయని జబ్రూ=ా రిపోర్ట్ ఇచ్చిందని గుర్తు చేశారు. చీణూాా మొదట ప్రిలిమినరీ రిపోర్ట్ నవంబర్ 23 ఇచ్చిందని ప్రాజెక్ట్ నిర్మించారని మండిపడ్డారు. బీఆర్ఎస్కు రూ. 1400 కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లు చెక్ రూపంలో ఇచ్చారని కల్వకుంట కవిత చెప్పారని..అది వాస్తవమని పేర్కొన్నారు.తనకు రిమేఘా సంస్థకు ఇవ్వలేదన్నారు. ఎన్డీఎస్ఏ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా సీబీఐకి లేఖ రాశామని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 24 గంటల్లో సీబీఐ విచారణ జరిపిస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ధాన్యం కుంభకోణం చేసిన వారిని అరెస్ట్ చేస్తామన్నారు. ూాదీజ టన్నులు తమ హయంలో పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

### తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు

# సుప్రీంకోర్టులో భారీ ఊరట



**హైదరాబాద్, జులై 29:** తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఉపశమనం కల్పించింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండంను సుప్రీంకోర్టు కొట్టివేసినా.. ఆ ఉత్తర్వు ఆధారంగా ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులన్నీ పూర్తిగా చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది. ఈ తీర్పు భవిష్యత్తుకు మాత్రమే వర్తిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. దీంతో తెలంగాణలో కొనసాగుతున్న ఈ కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన ఆటంకం ఉండదని స్పష్టత వచ్చింది.అదే సమయంలో భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ముందస్తు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా చట్టాలను భర్తీ చేయడం సాధ్యంకాదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపులు ఇవ్వాలంటే కేంద్రప్రభుత్వం చట్టబద్ధమైన నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని సూచించింది. ఇప్పటికే పూర్తైన లేదా నిర్మాణంలో ఉన్న కీలక ప్రాజెక్ట్ పనులకు ఎలాంటి అంతరాయం ఉండదని న్యాయస్థానం పేర్కొనడంతో తెలంగాణ ప్రభుత్వం, సాగునీటి ప్రాజెక్టులకు ఇది కీలక ఊరటనిచ్చిన తీర్పుగా భావిస్తున్నారు.

### కాంగ్రెస్‌ను రాజకీయంగా ఇరుకున పెట్టాలని


# బీఆర్ఎస్ వ్యూహం



**హైదరాబాద్ :** తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్లపై పోరు సాగిస్తున్న బీఆర్ఎస్ ఎస్సీ సంగ్రామ సదస్సుకు సన్నాహాలు చేస్తోంది. రైతు, యువ సంగ్రామ సదస్సులు పూర్తైన నేపథ్యంలో చేవెళ్ల వేదికగా ఎస్సీలకు, నాడు హస్తం పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేసేందుకు సిద్ధమైంది. బీఆర్ఎస్‌లోని ఎస్సీ నేతలతో త్వరలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమై సదస్సు విషయంపై నిర్ణయం తీసుకోనున్నారు. డిక్లరేషన్లలో ఇచ్చిన హామీలపై : 2023 అసెంబ్లీ ఎన్ని కల సమయంలో కాంగ్రెస్ పార్టీ వివిధ వర్గాలకు ప్రకటించిన డిక్లరేషన్లనే బీఆర్?ఎస్? ఇప్పుడు రాజకీయ అస్త్రంగా మలుచుకుంటోం ది. ఎన్నికల ముందు రైతులు, యువత, మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు తదితర వర్గాలకు ప్రత్యేక డిక్లరేషన్ల రూపంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీసే ందుకు ప్రధాన ప్రతిపక్షం కార్యాచరణను ముమ్మరం చేసింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటినా డిక్లరేషన్లలోని కీలక హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది.ప్రజలకు వివరించాలనే : కాంగ్రెస్ పార్టీ ఏ వేదికలపై ఆయా డిక్లరేషన్లను ప్రకటించిందో, అదే ప్రాంతాల్లో "సంగ్రామ సదస్సులు" నిర్వహించాలని గులాబీ అధినాయకత్వం నిర్ణయించింది. దీంతో కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా ఇరుకున పాటు ఆయా వర్గాల్లో మళ్లీ తమ పట్టు పెంచుకోవాలని బీఆర్ఎస్ వ్యూహాలు రచిస్తోంది.

### తెలంగాణలో పోలీస్ కొలువుల జాతర

**- 7,437 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ**




**హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న లక్షలాది మంది నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఈ మేరకు పోలీస్‌శాఖలో సివిల్, ఏఆర్, స్పెషల్ పోలీసు, ఫైర్, జైళ్లశాఖలో పలు ఖాళీల భర్తీకి సంబంధించి 7,437 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. త్వరలో దరఖాస్తు తేదీలను ప్రకటిస్తామని పోలీసు నియామక మండలి తెలిపింది. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని తెలిపింది. వివరాలకు వెబ్‌సైట్‌ను సంప్రదించాలని నియామక మండలి తెలిపింది.

# సర్' ప్రక్రియను వేగవంతం చేయాలి

- 'సర్' ప్రక్రియ దురుద్దేశంతో జరుగుతుంది.
- ఢిల్లీలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం.



**ఢిల్లీ, జులై 29 :** ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియను కాంగ్రెస్ బీఎల్ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్‌పై జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పీసీసీలతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని సూచించారు. బీఎల్ఏలు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.'సర్'పై రివ్యూ చేశామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎల్ఏ(లను నియమించినట్లు చెప్పారు. 50 నుంచి 60 శాతం ఈ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో వందశాతం పూర్తవుతుందని వివరించారు. అర్హతగల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈసారి 'సర్' ప్రక్రియ దురుద్దేశంతో జరుగుతుందని చెప్పారు. ఓట్లను కాపాడే ఉద్దేశంతో ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. సంస్థాగత బలోపేతం, పార్టీ ప్రభుత్వ సమన్వయంపై మాట్లాడామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.కాగా, ఢిల్లీ ఇందిరా భవన్‌లో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు (బుధవారం) జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , సీతక్క , సీడబ్ల్యూసీ సభ్యులు మంత్రి దామోదర్ రాజానర్సింహ, వంశీ చంద్ పాల్గొన్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. తెలంగాణలో 'సర్' ప్రక్రియ, పార్టీ - ప్రభుత్వం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా చర్చించారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కమిటీ పనితీరు, ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాల సమన్వయం, ప్రజలకు చేరువ చేసే కార్యాచరణపై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సంస్థాగత బలోపేతం, రాజకీయ పరిస్థితులపై కూడా ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

# తూర్పు కనుమల్లో అరుదైన మొక్క ఆవిష్కరణ.



**తిరుపతి జిల్లా:** మన తూర్పు కనుమలు దట్టమైన అడవుల తోనే కాదు, ప్రపంచంలో ఎక్కడా లేని అరు దైన సహజ సంపదతో నిండి ఉన్నా యని మరోసారి నిరూపితమైంది. తిరుపతి జిల్లా పరిధిలోని తూర్పు కనుమలలో పరిశోధకులు సరికొత్త రకానికి చెందిన అరుదైన మొక్కను కనుగొన్నారు. ఈ కొత్త వృక్ష జాతికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఒక ప్రత్యేకమైన పేరును ఖరారు చేశారు. యూఫోర్బి యేసీ కుటుంబానికి చెందిన ఈ కొత్త మొక్కకు "క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్") అని పేరు పెట్టారు. తిరుపతి జిల్లాలోని ప్రసిద్ధ ఉబ్బలమడుగు జలపాతానికి సమీపంలో ఉన్న కంబకం కొండల ప్రాంతంలో మాత్రమే ఈ మొక్క సహజంగా పెరుగుతోంది. అందుకే ఆ ప్రాంత పర్యావరణ ప్రాముఖ్యతను గుర్తించి, దానికి గుర్తుగా 'ఉబ్బలమడుగెన్సిస్' అనే పేరును ఖరారు చేశారు. ఈ మొక్క ఆకులు తాకగానే మంత్రముగ్ధులను చేసే అద్భుతమైన సుగంధ పరిమళాలను వెదజల్లుతాయి. దీని ప్రత్యేకతలు, సువాసన విశేషాలు పవన్ కళ్యాణ్‌ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సహజ వారసత్వ సంపదను, ప్రకృతిని కాపాడుకోవడంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు అద్దం పడుతోంది.

### బంగాళాఖాతంలో మునిగిన వాళ్లే హైడ్రాను

# ముంచుతామంటారా



**హైదరాబాద్, జులై 29:** హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. (బుధవారం) మీడియాతో మాట్లాడుతూ. బంగాళాఖాతంలో మునిగిపోయిన వాళ్లే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తామంటే అర్థం లేదంటూ సెటైర్ విసిరారు. వర్షాకాలం వచ్చినా ఇప్పటికీ 30 శాతం లోటు వర్ష పాతం నమోదైందని తెలిపారు. 150 ఏళ్ల నుంచి చూడని ప్రకృతి వైపరీత్యం వచ్చిందన్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లో కూడా తీవ్ర ఎల్‌నినో ప్రభావం ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రకృతి వైపరీత్యాన్ని గ్రామగ్రామాన ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామన్నారు.
రైతులు మెట్ట పంటలు వేస్తున్నారని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ వైపు ఎక్కువగా రైతులు మొగ్గుచూపుతున్నారని, ఇది మంచి శుభపరిణామమని అన్నారు. గాంధీ భవన్‌ను దేవాలయంగా భావించి నమ్మకంతో ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి వస్తున్నారన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని తెలిపారు. ఏ పార్టీ నిర్వహించని ముఖాముఖిని కాంగ్రెస్ నిర్వహిస్తోందన్నారు. కలెక్టర్లతో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేస్తున్నామని చెప్పారు.

### ఆగస్టు 3లోగా 100 శాతం

# డిజిటలైజేషన్ పూర్తి చేయాలి




**హైదరాబాద్, జులై 29:** ఓటరు జాబితా సవరణ కేవలం తప్పులు లేని ఓటర్ల జాబితా కోసమేనని తెలంగాణ ఎన్నికల సంఘం సీఈవో సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎస్ఐఆర్ (ూ×=) పురోగతిపై జిల్లా కలెక్టర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఆగస్ట్ 3వ తేదీలోగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 76 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 90 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందన్నారు. 8 నియోజకవర్గాల్లో 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు చెప్పారు.
జీహెచ్ఎంసీతోపాటు రంగారెడ్డి, మేడ్చల్ తదితర పట్టణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. డిజిటలైజేషన్‌లో నిర్లక్ష్యం వహిస్తే బీఎల్ఓలు, సూపర్‌వైజర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకే కుటుంబ సభ్యుల ఓట్లన్నీ.. ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల సమావేశాలను వీడియో తీయాలని జిల్లా కలెక్టర్లను సీఈఓ ఆదేశించారు. వీఐపీ, వీవీఐపీ ఓటర్ల మ్యాపింగ్ చేపట్టాలని వారికి సీఈవో సుదర్శన్ రెడ్డి సూచించారు. ఎస్ఐఆర్‌కు సంక్షేమ పథకాలతో ఎలాంటి సంబంధం లేదని ఆయన పునరుద్ఘాటించారు.

నేటి సుదీక్ష
సమాజానికి సరైన దృక్పథం
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

గురువారం,
జూలై 30, 2026



# మళ్లీ ఒకేసారి.. వచ్చేనెల రేషన్ దుకాణాల్లో మూడు నెలల బియ్యం పంపిణీ

**హైదరాబాద్ సిటీ:** రేషన్ లబ్ధిదారులకు మళ్లీ మూడు నెలలకు సంబంధించిన బియ్యం కోటా అందనుంది. ఎల్‌నినో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వచ్చే ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలలకు కలిపి ఒకేసారి బియ్యం పంపిణీ చేయనున్నాయి. డీలర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేస్తూ.. కార్డుదారుల సంఖ్యను తెలియజేస్తే నెలాఖరులోగా బియ్యం మొత్తాన్ని సరఫరా చేస్తామని తెలిపాయి.గ్రేటర్‌లోని హైదరాబాద్ జిల్లాలో 8,42,348, రంగారెడ్డిలో 6,72,909, మేడ్చల్‌లో 6,53,801 కార్డులున్నాయి. ఇందులో భాగంగా మూడు జిల్లాల్లో నెలకు సుమారు 39,75,0277 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేస్తున్నారు. అలాగే చక్కెర, గోధుమలను కూడా అందజేస్తున్నారు. ఈ ఏడాదిలో ఇప్పటికే ఒకసారి మూడు (ఏప్రిల్, మే, జూన్) నెలలకు సంబంధించిన బియ్యాన్ని ఒకే విడతలో సరఫరా చేశారు. అయితే, ఈ-పాస్ యంత్రం మొరాయించడంతో కొందరు రోజుల తరబడి తిరిగారు. ఈ తరుణంలో క్షేత్రస్థాయిలో



ఏర్పడిన ఈ సమస్యలన్నింటినీ తెలుసుకున్న అధికారులు.. లబ్ధిదారుల వేలిముద్రలు, ఐరిస్ నమోదులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేస్తున్నారు.. ఒక్కో కార్డుదారుడికి 5 నిమిషాల్లోపే ప్రక్రియను పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు.మూడు నెలల కోటాకు సంబంధించిన బియ్యం ఒకేసారి పంపిణీతో అందుకు తగ్గట్టుగా నిల్వలు చేసేందుకు సరిపడా గదులు లేవని చేస్తున్నారు. గ్రేటర్‌లోని వివిధ ప్రాంతాల్లో పలు రేషన్ దుకాణాలు చిన్నపాటి గదుల్లో నిర్వహిస్తుండడమే కారణంగా నిలుస్తోంది. గత వేసవిలో మూడు నెలల బియ్యం ఒకేసారి సరఫరా చేయడంతో వాటిని భద్రపరిచి లబ్ధిదారులకు ఇచ్చేందుకు డీలర్లు ఇబ్బందులు పడ్డారు. తాజాగా మళ్లీ మూడునెలల సరుకు ఒకేసారి వస్తుండడంతో కార్డుల సంఖ్య ఎక్కువ ఉన్న డీలర్లు ఆందోళన చెందుతున్నారు. వచ్చిన నిల్వలను ఎక్కడ భద్రపరచాలని సతమతమవుతున్నారు. ఈ క్రమంలో కొందరు తమ ఇళ్లలోనే నిల్వలను ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అధికారులు పదిరోజుల్లో విడతల వారీగా బియ్యం సరఫరా చేస్తే బాగుంటుందని వారు కోరుతున్నారు.గ్రేటర్‌లోని మూడు జిల్లాల్లో రేషన్ ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్ (ఈ-కేవైసీ) ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. రెండు నెలలుగా ఇది కొనసాగుతున్నప్పటికీ కొంతమంది ఈ ప్రక్రియను పూర్తి చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. జూలై 31లోపు కచ్చితంగా చేసుకోవాలని అధికారులు నిబంధనలు విధించడంతో లబ్ధిదారులు పరేషాన్ అవుతున్నారు. ఆధార్ అప్‌డేట్ అయిన తర్వాతే ఈ-పాస్ యంత్రంలో వేలిముద్రలు, ఐరిష్ నమోదు అవుతాయని చెబుతుండడంతో హైరానా పడుతున్నారు. మీ సేవా కేంద్రాల్లో సాంకేతిక సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ-కేవైసీ గడువును మరికొన్ని రోజులు పొడిగించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా, హైదరాబాద్‌లో 80 శాతం, రంగారెడ్డిలో 76, మేడ్చల్‌లో 78 శాతం ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తయినట్లు తెలిసింది.

## 2028 వరకు టిమ్స్ ఆస్పత్రి పనులు పూర్తి చేయొద్దని రేవంత్ రెడ్డి చెప్పాడా..?

**హైదరాబాద్ :** మా కంటోన్మెంట్ వన్ టైమ్ ఎమ్మెల్యేకు ప్రతీ దాంట్లో కమీషన్లు కావాలని .. తిరుమలగిరి చెరువు పని మేము మొదలుపెడితే, అక్కడికి ఈయన వెళ్లగానే పని ఆగిపోయిందన్నారు బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిషాంక్ ఆరోపి ంచారు. మన్నె క్రిశాంక్ మీడియాతో మాట్లా డుతూ.. మేము కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మేము నిర్మించి లబ్ధిదారులకు అంది ంచినం. కానీ వాటిని ఆపేసి ఉన్నవాళ్లను ఖాళీ చేసి అమ్ముకొని.. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను లబ్ధిదారుల దగ్గరకు వెళ్లి ఇయ్యాలి కానీ ప్రైవేట్ గార్డెన్స్‌లో ఫంక్షన్లలో దొంగగా పోయి పంచుకుంటున్నరు.. అమ్ముకుంటున్నా రు.6 వేల ఇందిరమ్మ ఇళ్లు ఏమైనా చేస్తావా..? అంటే అక్కడ కూడా కమీషన్ తీసుకొని 157/1 జాగ ాను కూడా గాలికొదిలేసినవన్నారు మన్నె క్రిషా ంక్. బొల్లారం నుంచి గాంధీ ఆస్పత్రికి పోత రు.. అది ఫుల్ ఉంటే ఉస్మానియా ఆస్పత్రికి పోతరు. శామీర్‌పేట్ నుంచి, మేడ్చల్ నుంచి పోతరు.. ఇవేవీ అవసరం లేకుండా కేసీఆర్ హైదరాబాద్ నగర విస్తీర్ణం ఎక్కువుంటుంది కాబట్టి నిరుపేద ప్రజలకు ఉపయోగపడేట్టు ఉచిత వైద్యం కోసం బాహుబలి సినిమాలో మాహిష్మతి



సామ్రాజ్యంలాగా నిర్మించిన అల్వాల్ టిమ్స్ ఆసుపత్రి ఇంతవరకు ఎందుకు పూర్తి అవ్వడంలేదు..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కోమటిరెడ్డి వెంకట రెడ్డి స్వయంగా టిమ్స్ ఆసుపత్రి పనులు 90% పూర్తయ్యాయని చెప్పాడు. 2028 వరకు పనులు పూర్తి చేయకూడదని నీకు రేవంత్ రెడ్డి చెప్పాడా..? అని మన్నె క్రిషాంక్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 90% పనులు పూర్తి చేసిన టిమ్స్ ఆసుపత్రి ఇప్పటి వరకు ఎందుకు పూర్తి అవ్వలేదో కాం గ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. పోలీసులు కూడా మేము ఇక్కడి అనుమతి లేకు ండా రావొద్దని అంటున్నారు. ఇది ప్రజల కోస ం కట్టించిన కూడా నేను చెప్తున్నా, మళ్ళీ వచ్చేది జాగ్రత్తగా ఉండండని హెచ్చరించారు.

## భాగ్యనగరంలో భారీ వర్షాలు.. ట్రాఫిక్ పోలీసుల కీలక సూచనలు

**హైదరాబాద్, జులై 29 :** హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ అడ్వైజరీ జారీ చేశారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, అత్యవసర సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలనే ఉద్దేశంతో ఐటీ కంపెనీలకు ప్రత్యేక సూచనలు చేశారు. ఈరోజు(బుధవారం) మధ్యాహ్నం 3:30 గంటల నుంచి దశలవారీగా ఉద్యోగులకు ఎర్లీ లాగౌట్ ఇవ్వాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఒకేసారి



వేలాది మంది ఉద్యోగులు కార్యాలయాల నుంచి బయటకు రావడం వల్ల ప్రధాన రహదారులపై తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల ఉద్యోగులను విడతలవారీగా కార్యాలయాల నుంచి పంపించాలని కంపెనీలను కోరారు.భారీ వర్షాల కారణంగా ఇప్పటికే పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ఒకేసారి భారీగా వాహనాలు రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ మరింత స్తంభించే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ఉద్యోగుల భద్రతతో పాటు నగరంలోని ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశమని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు.అలాగే సంస్థలు తమ ఉద్యోగులకు ఎర్లీ లాగౌట్ ఇచ్చే సమయాలను ముందుగానే ట్రాఫిక్ పోలీసులకు తెలియజేయాలని సూచించారు. దీనివల్ల ట్రాఫిక్ నిర్వహణను సమర్థంగా చేపట్టేందుకు వీలు అవుతుందని తెలిపారు. వర్షాల సమయంలో అత్యవసర ప్రయాణాలు మినహా అవసరం లేని ప్రయాణాలను తగ్గించాలని చెప్పుకొచ్చారు. ట్రాఫిక్ పోలీసుల సూచనలను క్రమం తప్పకుండా పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని నగరవాసులకు అధికారులు సూచించారు.

# సీసీ కెమెరాలు, సెక్యూరిటీ లేడీస్ హాస్టల్స్ కోసం పోలీసుల 'ప్రాజెక్ట్ సేఫ్ స్టే'


**హైదరాబాద్:** ఉద్యోగాలు, ఉన్నత చదువుల కోసం భాగ్యన గరానికి వచ్చే మహిళలు, విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ హైదరాబాద్ సిటీ పోలీస్ కీలక ముందడుగు వేసింది. యువతులు, తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలకు స్వస్తి పలికి, అమ్మాయిల భద్రతకై మేమున్నామంటూ భాగ్యనగర పోలీసులు సరికొత్తగా 'సేఫ్ స్టే' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇంతకీ అధికారులు చేపడుతున్న ఈ కార్యక్రమ విశేషాలేంటి, దీని ద్వారా ఎలాంటి ప్రయోజనాలుంటాయి అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.మహిళలు, విద్యార్థినుల భద్రతే లక్ష్యంగా : హైదరాబాద్‌లో రోజురోజుకూ పెరుగుతున్న మహిళా హాస్టళ్లు, పీజీ వసతి గృహాల్లో రక్షణ ప్రమాణాలను మరింత పటిష్టం చేసేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ 'సేఫ్ స్టే' అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టులో భాగంగా విడుదల చేసిన సురక్ష నివాస్ 1.0 బ్రోచర్ ద్వారా వసతి గృహాల నిర్వాహకులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలోని ప్రతీ లేడీస్ హాస్టల్ కచ్చితంగా లోకల్ పోలీస్ స్టేషన్‌లో వివరాలు నమోదు



చేసుకోవాలనే నిబంధనను తెచ్చారు.రాజధాని మహానగరం ఐటీ, ఎడ్యుకేషన్ హబ్‌గా దూసుకుపోతుండటంతో దేశం నలుమూలల నుంచి వేలాది మంది మహిళలు, విద్యార్థినులు ఇక్కడికి వస్తున్నారు. వీరిలో అత్యధికులు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న మహిళా హాస్టళ్లు, పేయింగ్ గెస్ట్ వసతి గృహాల్లో నివసిస్తున్నారు. అయితే ఈ వసతి గృహాల్లో సరైన భద్రతా ప్రమాణాలు లేకపోవడం, నిర్వాహకుల వివరాలు సరిగ్గా అందుబాటులో ఉండకపోవడం వంటి అంశాలపై పోలీసుల దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో మహిళల రక్షణే తొలి ప్రాధాన్యంగా భావించిన హైదరాబాద్ సిటీ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థలతో కలిసి "ప్రాజెక్ట్ సేఫ్ స్టే" అనే కార్యక్రమాన్ని రూపొందిం చింది.కఠిన నిబంధనలు రూపొందించిన పోలీసులు : ఇటీవల పోలీసులు నిర్వహించిన విస్తృత సర్వేలో వసతి గృహాల్లో భద్రతా ప్రమాణాలకు సంబంధించి కొన్ని దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగు చూశాయి. నగరంలోని వందలాది మహిళా హాస్టళ్లలో తనిఖీలు చేపట్టగా కేవలం అతి తక్కువ శాతం హాస్టళ్లలోనే కనీస భద్రతా నిబంధనలు పాటిస్తున్నట్లు తేలింది. చాలా చోట్ల సీసీటీవీ కెమెరాలు లేకపోవడం, సెక్యూరిటీ గార్డుల కొరత, సరైన రిజిస్టర్‌లు నిర్వహించకపోవడం వంటి తీవ్రమైన లోపాలను గుర్తించారు. ఈ సమస్యలను తక్షణమే సరిదిద్ది మహిళలకు వంద శాతం సురక్షితమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా పోలీసులు ఈ కఠిన నిబంధనలను తీసుకొచ్చారు. వివిధ ప్రాంతాలనుంచి నగరానికి వస్తున్న మహిళలను సురక్షితంగా చూసుకుంటున్నారన్న భరోసా కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు సజ్జనార్ తెలిపారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు : నివాస ప్రాంతాల్లో పెద్ద ఎత్తున భవనాలను సమూహంగా అద్దెకు తీసుకుని హాస్టళ్ల రూపంలో నడపడం ఒక వ్యాపార లావాదేవీ కిందికే వస్తుందని అధికారులు గుర్తుచేశారు. నిర్వాహకులు కేవలం లాభాపేక్షతోనే కాకుండా అక్కడ ఉండే మహిళల ప్రాణాలకు, ఆస్తులకు పూర్తి రక్షణ కల్పించేలా బాధ్యతతో వ్యవహరించాలన్నారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు. భవిష్యత్తులో హాస్టళ్ల పర్యవేక్షణను మరింత సులభతరం చేసేందుకు మహిళల అత్యవసర సహాయం కోసం ఒక ప్రత్యేక మొబైల్ యాప్‌ను కూడా త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నట్లు సజ్జనార్ వెల్లడించారు. ప్రతీ హాస్టల్‌ను ఒక సురక్షిత నివాసంగా మార్చడమే ధ్యేయంగా ప్రారంభమైన సేఫ్ స్టే ప్రాజెక్ట్ నగరానికి వచ్చే మహిళల్లో, వారి కుటుంబ సభ్యుల్లో సరికొత్త ధీమాను నింపుతోంది.

## ఉదయ్ కృష్ణారెడ్డిని ఉప్పరపల్లి కోర్టులో హాజరుపరిచిన పోలీసులు

ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు ఉప్పర్‌పల్లి కోర్టులో హాజరు హాజరుపరిచారు. ఇందుకోసం వైద్య పరీక్షల కోసం అత్తాపూర్ పీఎస్ నుంచి ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం ఉదయ్‌కృష్ణారెడ్డిని ఉప్పర్‌పల్లి కోర్టులో ప్రవేశ పెట్టారు. ఇప్పటికే పోలీసులు బాధితురాలి వాంగ్మూలం నమోదు చేశారు.ఇంటిని పరిశీలించిన పోలీసులు : అంతకు ముందు ఉదయం సీన్ రీ కన్‌స్ట్రక్షన్ కోసం ఉదయ్ కృష్ణారెడ్డిని అశోక్‌నగర్‌కు పోలీసులు తీసుకువచ్చారు. అశోక్‌నగర్ స్టీల్ బ్రిడ్జ్ పిల్లర్ నంబర్ 25 పరి సరాల్లో అద్దెకు ఉన్న ఇంటిని పరిశీలించారు. హైకోర్టులో విచారణ : మరోవైపు తనపై అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉదయ్ కృష్ణారెడ్డి వేసిన



పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. బాధితురాలికి నోటీసు ఇవ్వాల్సి ఉందని పీపీ పల్లె నాగేశ్వర్‌రావు కోర్టుకు తెలిపారు. బాధితురాలికి నోటీసు ఇవ్వాలని పల్లె నాగేశ్వర్‌రావును న్యాయస్థానం ఆదేశించింది. అనం తరం విచారణను మరోసారి నాలుగు వారాలకు వాయిదా వేసింది.అసలేం జరిగింది : ఈ నెల 18న తనపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు మహిళా ట్రైనీ ఐపీఎస్ ఫిర్యాదుతో ఉదయ్ కృష్ణారెడ్డిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఉదయ్ కృష్ణారెడ్డిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేసు నమోదైన రోజే మహిళా ట్రైనీ ఐపీఎస్‌కి డాక్టర్లు పరీక్షలు నిర్వహించారు. అందులో ఆమె మెడపై, గొంతు నులిమినట్లు గాయాల ఆనవాళ్లను గుర్తించారు. బాధితురాలి చెంప భాగంలో కమిలిన గాయాలు, ఎడమకాలు చర్మంపై గాయం ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. హైదరాబాద్ శివారులో మంగళవారం ఉదయ్ కృష్ణారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అత్తాపూర్ పోలీస్ స్టేషన్?కు తరలించారు. మొదటగా ఆయన ఆచూకీ లభించకపోవడంతో పోలీసులు 4 బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా చార్మినార్ మహిళా పోలీస్?స్టేషన్ సీఐ జ్యోత్స్న, కేసు పర్యవేక్షణ అధికారిగా మహిళా భద్రత విభాగం డీసీపీ లావణ్యను నియమించారు. కేసును పారదర్శకంగా దర్యాప్తు చరాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.

## వన్యప్రాణిని చంపిన 17 మంది వేటగాళ్లకు రిమాండ్


**అచ్చంపేటరూరల్ :** అటవీ వన్యప్రాణి సాంబార్ జింకను చంపి, తిన్న కేసుల్లో 17 మందికి న్యాయ స్థానం రిమాండ్ విధించింది. మహబూబ్ నగర్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పద్మారం తండా గ్రామ పంచాయతీ పరిధిలోని పీర్ల దేవుని చెలక అటవీ ప్రాంతంలో పద్మారం, గోనబోయిన పల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు వన్య ప్రాణి సాంబార్ జింకను చంపారు. అనంతరం జింక మాంసాన్ని వండుకుని తిన్నారు.ఈ విషయం తెలుసుకున్న అధికారులు




విచారణ జరిపి అధారాలు సేకరించిందని జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర తెలిపారు. ఆధారాల ప్రకారం17 మంది నిందితులను గుర్తించి అరెస్టు చేసి, బుధవారం న్యాయస్థానంలో హాజరుపరచినట్లు వివరించారు. వారికి న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపుతూ కల్వకుర్తి సబ్‌జైలుకు తరలించాలని ఆదేశించిందని వెల్లడించారు.

## ముందస్తుగా గుర్తిద్దాం.. క్యాన్సర్‌ను జయిద్దాం

**సిద్ధిపేట:** వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స చేయించుకోవడం కంటే, రాకముందే గుర్తించి నివారించుకోవడం ఉత్తమ మార్గం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు స్పష్టం చేశారు. ప్రారంభ దశలో గుర్తింపే క్యాన్సర్‌పై విజయానికి కీలకం అన్నారు. సిద్ధిపేటలోని విపంచి ఆడిటోరియంలో సింధూ హాస్పిటల్ సహకారంతో నిర్వహిస్తున్న 2 రోజుల ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని



హరీశ్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ఆరోగ్యం కంటే గొప్ప సంపద మరొకటి లేదని, వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కంటే ముందుగానే గుర్తించి నివారించుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. క్యాన్సర్‌కు భయపడాల్సిన అవసరం లేదని, ప్రారంభ దశలో గుర్తిస్తే అనేక రకాల క్యాన్సర్లను పూర్తిగా నయం చేయవచ్చని చెప్పారు. ముఖ్యంగా 40 సంవత్సరాలు దాటిన మహిళలు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. కేన్సర్ వ్యాధితో కుటుంబాలు అన్ని రకాలుగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మారిన జీవనశైలి ఆహారపు అలవాట్లు క్యాన్సర్ కేసుల పెరుగుదలకు కారణమవుతున్నాయి అన్నారు.ఈ శిబిరంలో నిర్వహిస్తున్న మామోగ్రామ్, పాప్ స్మియర్ వంటి పరీక్షలు సాధారణంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేల రూపాయలు ఖర్చవుతాయని, ఇక్కడ మాత్రం పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హరీశ్ రావు కోరారు.

# బీఆర్ఎస్‌కు అస్త్రంగా కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్లు

**హైదరాబాద్ :** తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్లపై పోరు సాగిస్తున్న బీఆర్ఎస్ ఎస్సీ సంగ్రామ సదస్సుకు సన్నాహాలు చేస్తోంది. రైతు, యువ సంగ్రామ సదస్సులు పూర్తైన నేపథ్యంలో చేవెళ్ల వేదికగా ఎస్సీలకు, నాడు హస్తం పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేసే ఒందుకు సిద్ధమైంది. బీఆర్ఎస్‌లోని ఎస్సీ నేతలతో త్వరలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ సమావేశమై సదస్సు విషయంపై నిర్ణయం తీసుకోనున్నారు. డిక్లరే షన్లలో ఇచ్చిన హామీలపై : 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వివిధ వర్గాలకు ప్రకటించిన డిక్లరేషన్లనే బీఆర్ఎస ఇప్పుడు రాజకీయ అస్త్రంగా మలుచుకుంటోంది. ఎన్నికల ముందు రైతులు, యువత, మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు తదితర వర్గాలకు ప్రత్యేక డిక్లరేషన్ల రూపంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రధాన ప్రతిపక్షం కార్యాచరణను ముమ్మరం చేసింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో



అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటినా డిక్లరేషన్లలోని కీలక హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది.ప్రజలకు వివరించాలనే : కాంగ్రెస్ పార్టీ ఏ వేదికలపై ఆయా డిక్లరేషన్లను ప్రకటించిందో, అదే ప్రాంతాల్లో "సంగ్రామ సదస్సులు" నిర్వహించాలని గులాబీ అధినాయకత్వం నిర్ణయించింది. ఆ వర్గాలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ అమలులో జరిగిన జాప్యం, వైఫల్యాలను ప్రజలకు వివరించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. దీంతో కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా ఇరుకున పెట్టడంతో పాటు ఆయా వర్గాల్లో మళ్లీ తమ పట్టు పెంచుకోవాలని బీఆర్ఎస్ వ్యూహాలు రచిస్తోంది.అంచనాలకు మించి విజయవం తమైన సదస్సులు : ఇప్పటికే వరంగల్ జిల్లా కేంద్రం వేదికగా రైతు సంగ్రామ సదస్సును నిర్వహించిన బీఆర్?ఎస్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీసింది. యువ సంగ్రామ సదస్సు నిర్వహించి యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, ఉపాధి అవకాశాలపై కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గుర్తు చేసింది. ఈ రెండు సదస్సులు పార్టీ అయ్యాయని బీఆర్ఎస్ అధిష్ఠానం భావిస్తోంది. ఈ కార్యక్రమాల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందనే అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలిగామని పార్టీ నేతలు చెబుతున్నారు. రైతులు, యువత నుంచి మంచి స్పందన లభించిందని ఈ సదస్సులకు భారీగా హాజరైన ప్రజలు, యువత ప్రభుత్వంపై అసంతృప్తిని వ్యక్తం చేశారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.ఎస్సీ డిక్లరేషన్?పై సదస్సు చేవెళ్లలోనే : మిగతా డిక్లరేషన్లపైనా వరుసగా కార్యాచరణ రూపొందిస్తోంది. తదుపరి ఎస్సీ సంగ్రామ సదస్సుపై పార్టీ దృష్టి సారించింది. చేవెళ్లలోనే ఈ సదస్సును నిర్వహించాలని నిర్ణయించారు. ఎస్సీలకు కాంగ్రెస్ ప్రకటించిన హామీల అమలు, సంక్షేమ పథకాల పరిస్థితి, రిజర్వేషన్లు, ఉపాధి, విద్య, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించేందుకు పార్టీ సిద్ధమవుతోంది. ఎస్సీ సంగ్రామ సదస్సు ఏర్పాట్లపై త్వరలోనే పార్టీ ఎస్సీ నేతలతో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సమావేశం కానున్నారు. సదస్సు తేదీ, వేదిక, నిర్వహణ ఏర్పాట్లపై సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.

నేటి సుదీక్ష
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

# జీవ వైవిధ్య పరిరక్షణలో పులుల పాత్ర అమోఘం

**అమరావతి, జులై 29 :** జీవ వైవిధ్య పరిరక్షణలో పులుల పాత్ర అమోఘమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అడవుల పరిరక్షణలో భాగస్వాములైన ప్రకృతి ప్రేమికులందరికీ అంతర్జాతీయ పులుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పులుల సంరక్షణలో దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నిలిపామని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు. తూర్పు కనుమల్లో పులుల పునరుజ్జీవం వైపు అడుగులు వేస్తున్నామని తెలిపారు.నల్లమలలో పులి గర్జన శాశ్వతం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. పులి కేవలం మన జాతీయ జంతువు మాత్రమే కాదని, మన దేశ అటవీ సంపదకు, జీవ వైవిధ్యానికి, పర్యావరణ సమతుల్యతకు ప్రతీక అని ఉద్ఘాటించారు. ప్రపంచ పులుల దినోత్సవం... 2010లో పులుల సంరక్షణ కోసం అంతర్జాతీయ



సమాజం తీసుకున్న సంకల్పాన్ని మనకు గుర్తు చేస్తుందని తెలిపారు. అదే సమయంలో పులుల పరిరక్షణలో మన దేశం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన తీరును గుర్తు చేస్తుందని అన్నారు. 'ప్రాజెక్ట్ టైగర్' వంటి దూరదృష్టితో కూడిన కార్యక్రమాల ఫలితంగా నేడు ప్రపంచంలోని పులుల్లో దాదాపు 75 శాతం మన దేశంలో నివసిస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఇది భారతదేశం సాధించిన అపూర్వ పర్యావరణ విజయానికి నిదర్శనమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# అధికారం అండతో మాజీ స్పీకర్ భూఅక్రమాలు, దౌర్జన్యాలు

**అమరావతి:**వైఎస్సార్సీపీ నేత, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం భూఅక్రమాలు, దౌర్జన్యాలపై బాధితులు ఒక్కొక్కరుగా ముందుకొస్తున్నారు. వైఎస్సార్సీపీ హయాంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఆయన చేసిన అరాచకాలను వివరిస్తూ పోలీసులు ఫిర్యాదులు చేస్తున్నారు. బతికున్న వ్యక్తులను చనిపోయినట్లుగా చూపించారు. నకిలీ పత్రాలు సృష్టించి రూ.4 కోట్ల భూ దోపిడీకి పాల్పడ్డారు. ఈ ఘటనలో తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. తమను నిర్బంధించి, భూమి బలంవంతగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని బాధితులు వాపోతున్నారు. తాజాగా ఆమదాలవలసకు చెందిన బాధితులు శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వరరెడ్డికి ఫిర్యాదు చేశారు.వైఎస్సార్సీపీ అధికారంలో ఉండటం, రాజ్యాంగ బద్ధమైన బాధ్యతల్లో ఉండటంతో తమ్మినేని అండ చూసుకొని కుటుంబసభ్యులు, అనుచరులు చెలరేగిపోయారు. ఆయన సతీమణి వాణి శ్రీ ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్న విమర్శలు కూడా ఉన్నాయి. భూ వివాదాల్లో తలదూరుస్తూ తాను చెప్పిందే శాసనమన్నట్లుగా వాణిశ్రీ చేస్తూ వచ్చారు.నకిలీ పత్రాలు సృష్టించి దోపిడీలు: అప్పట్లో ఆమదాలవలస నియోజకవర్గంలోని



ప్రభుత్వ ఉద్యోగులు పని చేయాలంటేనే భయపడిపోయేవారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఖాళీ స్థలాలు, వివాదాస్పద భూములను కాజేయడమే లక్ష్యంగా నకిలీ పత్రాలు సృష్టించేవారు. వాటిని రిజిస్ట్రేషన్లు చేయించుకోవడమే వీరి నిత్యకృత్య మనే ఆరోపణలు కూడా ఉన్నాయి. బాధితులు సైతం ఏమీ చేయలేక బిక్కుబిక్కుమంటూ గడిపారు. కూటమి ప్రభుత్వంలో వీరి ఆగడాలు బాధి తులు ఒక్కొక్కటిగా పోలీసుల ముందుకు తీసుకు వస్తున్నారు.ఇటీవల వెలుగులోకి వచ్చిన ఘటనలు: ఇటీవల భూ దోపిడీలో ఏ2గా సతీష్, ఏ4గా త్రినాథ్ ఉన్నారు. వీరిద్దరూ శ్రీకాకుళంలో బలగలోని సర్వే నంబరు 189/1, 188/4లోని రూ.కోటి విలువ గల ఎకరా భూమిని 2023లో తమ్మినేని సీతారాం అండతో ఆక్రమించారు. ఆ భూమి చుట్టూ గోడ కూడా కట్టేశారు. ఈ భూమి గొండేల నూకాలమ్మ అనే మహిళ పేరు మీద ఉంది. కానీ దస్త్రాల్లో తప్పుగా గుండాల నూకాలమ్మ అని తప్పుగా పడింది. దీన్ని త్రినాథ్, సతీష్ ఆసరాగా చేసుకొన్నారు. నకిలీ పత్రాలు సృష్టింటి తమ భూమిని కాజేస్తున్నారని బాధితురాలి మనవడు సంతోష్‌కుమార్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.తనయుడి పేరు మీద నకిలీ పత్రాలు: టెక్కలిలోని మేఘవరం పంచాయతీ చింతామణి గ్రామంలో సర్వే నంబరు 44లో 71 ఎకరాల భూమి ఉంది. దీనిలో 30 ఎకరాలు 2021లో తమ్మినేని తనయుడి వెంకట శ్రీరామ చిరంజీవి నాగ్? పేరు మీదుగా నకిలీ పత్రాలు సృష్టించినట్లు బాధితుడు త్రినాథ్ వాపోయారు. ఇది వారసత్వంగా వచ్చిన భూమి అని, తెలిసిన వ్యక్తికి 7 ఎకరాలు మాత్రమే విక్రయించామన్నారు. కానీ తమ్మినేని తనయుడి పేరిట తప్పుడు పత్రాలు సృష్టించి 30 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. దీని పై నేటికీ న్యాయ పోరాటం చేస్తున్నట్లు చెప్పారు.వారి అనుచరులకు రిజిస్ట్రేషన్: ఆమదాలవలస లక్ష్మీనగర్‌లోని 119 చదరపు గజాల స్థలం ఉంది. దాని కోసం 2022 మే 25న తమ్మినేని సీతారాం సతీమణి వాణిశ్రీ, అనుచరుడు తిర్లంగి రామారావు కలిసి తమ తల్లి సుధారాణిని నిర్బంధించి, వారి అనుచరులకు భూమి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని బాధితుడు సంతోష్ పవన్ మణికంఠ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ తగాదాలు ఉంటే కోర్టుకు వెళ్లి ఇంజంక్షన్ ఆర్డర్ కూడా తెచ్చుకున్నామన్నారు. అయినప్పటికీ రిజిస్ట్రేషన్ వేరొకరికి చేస్తేనే సుధారాణిని వదిలేస్తామని బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఫిర్యాదు చేసినా న్యాయం చేయలేదు: ఆమదాలవలస పట్టణానికి చెందిన బొడ్డేపల్లి రంగనాయకులు, లక్ష్మీదేవి దంపతులు జూన్ 6న తమ భూమిని సీతారాం సతీమణి వాణిశ్రీ ఆక్రమించారని ఆరోపిస్తూ భూమి వద్దే కన్నీటిపర్యంతమయ్యారు. అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ న్యాయం చేయలేదు. చివరికి వారు సీఎంవోకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికార యంత్రాంగం కదిలింది. తమ్మినేని కుటుంబం పేరు చెబితే భూ యజమానులు ఎలా వణికిపోతున్నారో చెప్పడానికి ఈ ఘటనలే నిదర్శనాలు.

# రాజధాని నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సీఎం సమీక్ష

**అమరావతి:**దేశం గర్వపడేలా అమరావతిని నిర్మిస్తున్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. నిర్మాణ పనుల వేగాన్ని పెంచాలని, ప్రాజెక్టులను నిర్ణీత గడువు కంటే ముందే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అమరావతి నిర్మాణ పురోగతిపై కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులతో సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.గతంతో పోల్చితే పనుల్లో వేగం కొంత మేర పెరిగినా ఇంకా వేగం పెంచాలని తేల్చిచెప్పారు. ఒక నిర్మాణ సంస్థగా రాజధాని పనులు చేపట్టడం గొప్ప అవకాశమని, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. ఆర్థికంగా ఎటువంటి సమస్యలు లేకుండా ప్రభుత్వం చూస్తున్న నేపథ్యంలో పనుల్లో ఎక్కడా జాప్యం జరగొద్దని స్పష్టం చేశారు. ప్రస్తుతం రూ.50,999 కోట్ల విలువైన పనులను కాంట్రాక్టు సంస్థలకు అప్పగించినట్లు అధికారులు ఆయనకు వివరించారు. గృహనిర్మాణం, ట్రంక్ మౌలిక సదుపాయాలు, ఎల్‌పీఎస్ (లేఅ) మౌలిక సదుపాయాల నుంచి అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్ల వంటి ఐకానిక్ కట్టడాల వరకు అన్ని నిర్మాణ ప్రాజెక్టులు వేగంగా సాగుతున్నాయని అధికారులు తెలిపారు.నెలకు 7 శాతం వరకు



పనులు పూర్తి : రాజధానిలో 95 ప్రాజెక్టులకు సంబంధించి పనులు చేపట్టగా, నెలకు కనీసం 7.92 శాతం పనులు జరగాలని సూచించారు. భూసేకరణ, నిధుల సమీకరణ, అనుమతులు, డిజైన్లు వంటి అంశాల్లో అన్ని శాఖలు, ఉన్నతాధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అమరావతి అంటే కేవలం 29 గ్రామాల సమాహారంగా కాకుండా విజయవాడ, గుంటూరుతో కలిపి చూడాలన్నారు. ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతుల ప్రాజెక్టు పనులు జరగాలన్నారు. రోడ్ల నిర్మాణంతో పాటు పచ్చదనం పెంపుపైనా దృష్టి పెట్టాలని వివరించారు. తాను కూడా స్వయంగా రాజధాని పనులను పరిశీలిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.రాజధాని నిర్మాణానికి ఆటంకాలు : పనులను వేగవంతం చేయడానికి అవసరమైన మానవ వనరులు, యంత్రాలు, ఇతర సామగ్రిని ముందుగానే సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం నిర్మాణ పనుల్లో 26,924 మంది కార్మికులు, 5,140 భారీ యంత్రాలు నిమగ్నమై ఉన్నాయని మంత్రి నారాయణ ముఖ్యమంత్రికి వివరించారు. భవిష్యత్తు కోసం నిర్మితమవుతున్న అమరావతి నగర నిర్మాణంలో తమవంతు కృషి చేశామన్న గుర్తింపును కాంట్రాక్టర్లు పొందేలా పనులు జరగాలని ముఖ్యమంత్రి సూచించారు. రాజధాని నిర్మాణ పనులకు ఆటంకం కలిగించేలా కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకం గా న్యాయపరమైన అడ్డంకులు సృష్టిస్తుం డటంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాల్సిన అవసరాన్ని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు.అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్లు, అలాగే కార్యదర్శులు, ప్రధాన కార్యదం ్శుల నివాసాలు, రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనపై చంద్రబాబు పలు సూచనలు చేశారు. పనులు పూర్తయిన తర్వాత రాజధాని నగర నిర్మాణాలను ప్రారంభించడానికి ప్రధానమంత్రి మోదీని ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. నిర్మాణ వేగాన్ని కొనసాగిస్తూనే, నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు. అలాగే, ఎల్‌డటి (), షాపూర్జీ పల్లోంజీ, మేఘా ఇంజనీరింగ్, ఎన్‌సిసి ), బిఎస్ఆర్ (దీూ=), కెఎంవి (ఖవీఎ) వంటి వివిధ కాంట్రాక్టింగ్ సంస్థల ప్రతినిధులకు, తమ ప్రాజెక్టుల అమలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

# మెగా డీఎస్సీపై వైసీపీవి నిరాధార ఆరోపణలు

**న్యూఢిల్లీ, జులై 29:** మెగా డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు మాజీ సీఎం జగన్‌కు లేదని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా లక్షలాది మంది నిరుద్యోగ యువతను జగన్ మోసం చేశారని విరుచుకుపడ్డారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 నియామకాల అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించి, జగన్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బీఈడ్, డీఈడ్ పూర్తి చేసిన నిరుద్యోగ యువతను ఎదురుచూపుల్లో ఉంచి, ఎన్నికల ముందు ఉద్యోగాలు, డీఎస్సీ పేరుతో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిన ప్రభుత్వం వైసీపీదేనని అన్నారు. మెగా డీఎస్సీపై వైసీపీ విమర్శలు చేయడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని మండిప డ్డారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సంతకాన్ని మెగా డీఎస్సీ ఫైల్‌పైనే చేశారని సానా సతీష్ అన్నారు. ఇచ్చిన హామీ మేరకు కేవలం 100 రోజుల్లోనే 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు న్యాయం చేశారని తెలిపారు. మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు 150కి పైగా కోర్టు కేసులు వేసిన వారే ఇప్పుడు నిరుద్యోగుల పక్షాన మాట్లాడుతున్నట్లు



నటించడం రాజకీయ కపటత్వానికి నిదర్శ నమని విమర్శించారు. అన్ని న్యాయపరమైన అడ్డంకులను అధిగమించి చట్టబద్ధంగా నియామకాలు పూర్తి చేసిన కూటమి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉద్యోగాలు సాధించిన 16 వేలకుపైగా అభ్యర్థులను, వారి కుటుంబాలను అవమానిస్తున్నారని అమలవుతున్నాయని సానా సతీష్ తెలిపారు. ఉపాధ్యాయ నియామకాలు, విద్యార్థుల సంక్షేమం, విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్రంలో నేపథ్యంలో వాటిని జీర్ణించుకోలేక వైసీపీ వ్యక్తం చేశారు. మంత్రి లోకేశ్ సవాల్ విసిరినా వైసీపీ నాయకులు వెనక్కి తగ్గారని గుర్తుచేశారు. తప్పుడు ప్రచారాలు మానేసి, మెగా డీఎస్సీపై బహిరంగ చర్చకు రావాలని వైసీపీకి సానా సతీష్ బాబు సవాల్ విసిరారు.

# రైతులను ముంచే స్టేట్‌మెంట్లు మానుకో.

**అమరావతి, జులై 29:** రైతుల శ్రేయస్సు కోరుకోవడమే రాజకీయ నాయకుడి లక్షణమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు ఉపయోగపడే నిర్మాణాత్మక సలహాలు ఇస్తే ఆహ్వానిస్తామని.. రైతులను ప్రభుత్వం ఆదుకుంటున్న సమయంలో నెగిటివ్ స్టేట్‌మెంట్లతో మరింత నష్టం చేయొద్దని వైసీపీ అధినేత జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. 'నీ స్టేట్‌మెంట్ల వల్ల రైతులు మరింత ఒత్తిడిలోకి వెళ్లే అవకాశం ఉంది.. కనీసం అదైనా ఆలోచించు జగన్‌మోహన్ రెడ్డి' అంటూ హితవుపలికారు. పొగాకు రైతులను గతంలోనూ.. ఇప్పుడూ.. సక్రమంగా ఆదుకుంటున్న ప్రభుత్వం తమదే అని స్పష్టం చేశారు.2014-15లో ఎఫ్‌సీవీ పొగాకు ధరలు పడిపోయినప్పుడు కేజీకి రూ.20 ఇచ్చి రైతులను ఆదుకున్నామని మంత్రి గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం 11 మిలియన్ కేజీల పొగాకు మాత్రమే కొనుగోలు చేసి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. గత ఏడాది 25 మిలియన్ కేజీల హెచ్‌డీ బర్లీ పొగాకును రూ.270 కోట్లతో కొనుగోలు చేసి రైతులను



ఆదుకున్నామని తెలిపారు. కేంద్రంతో సంప్రదింపులు జరిపి, పొగాకు కంపెనీలపై ఒత్తిడి తెచ్చి రైతుల నుంచి కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. రైతులకు కేజీకి రూ.20 సాయం అందించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు.కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 94 మిలియన్ కేజీల పొగాకు కొనుగోలుకు చర్యలు చేపట్టామని అచ్చెన్నాయుడు తెలిపారు. పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు రూ.188 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధం చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిరోజూ పొగాకు రైతుల సమస్యలపై సమీక్షిస్తూ తగిన ఆదేశాలు ఇస్తున్నారని వెల్లడించారు.

# ఏపీ అప్పుల వివరాలపై కేంద్రం ప్రకటన - 2026 బడ్జెట్ అంచనాల ప్రకారం రాష్ట్ర అప్పు రూ.6.45 లక్షల కోట్లు

**అమరావతి** ఆంధ్రప్రదేశ్ అప్పులు, తలసరి ఆదాయ అంశాలపై కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి రాజ్యసభలో కీలక ప్రకటన చేశారు. కాంగ్రెస్ సభ్యుడు వివేక్ ఠంకా రాష్ట్రాల అప్పుల గురించి మంగళవారం అడిగిన ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో ఆయన ఈ విషయం వెల్లడించారు. రాష్ట్ర అప్పు 2026 బడ్జెట్ అంచనాల ప్రకారం రూ.6,45,461 కోట్లు ఉన్నట్లు తెలిపారు. ఇవి 2024లో రూ.4, 92,568 కోట్లు, 2025లో రూ.5,6 5,534 కోట్లుగా ఉన్నట్లు చెప్పారు. 2024తో పోలిస్తే 2025 నాటికి 14.81%, 2025తో పోలిస్తే 2026 నాటికి 14.13% మేర అప్పు పెరిగినట్లు తెలిపారు.స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం పైనా ప్రకటన: అలాగే రాష్ట్ర స్థూల ఉత్పత్తి 2023-24లో రూ.14,23,900 కోట్లు ఉండగా, 2024-25 నాటికి రూ.15,91,226 కోట్లు, 2025-26లో రూ.17,62,357 కోట్ల మేర నమోదైనట్లు కేంద్రమంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. ఇందులో 11.75%, 10.75% వృద్ధి నమోదైనట్లు చెప్పారు. రాష్ట్రంలో తలసరి



ఆదాయం విషయానికి వస్తే 2023-24లో రూ.2,39,311, 2024-25లో రూ.2 ,66,699, 2025-26లో రూ.2,94,507గా నమోదైందని తెలిపారు. ఇందులో వరుసగా 11.44%, 10.42% మేర వృద్ధి నమోదైనట్లు రాజ్యసభలో వెల్లడించారు.రామాయపట్నం పోర్టు తొలిదశ 80 శాతం పూర్తి: రామాయపట్నం పోర్టు నిర్మాణం తొలిదశ 80.55 శాతం పూర్తయినట్లు కేంద్ర పోర్టులు, నౌకాయానశాఖ మంత్రి శర్బానంద్ సోనోవాల్ తెలిపారు. రాజ్యసభలో టీడీపీ సభ్యుడు బీద మస్తాన్?రావు అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో రాష్ట్ర ప్రభుత్వం 29.58 ఎకరాల్లో రూ.45 కోట్లతో అటానమస్ మారిటైం షిప్‌యార్డ్, సిస్టం డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించినట్లు తెలిపారు. ఇది పూర్తయితే తద్వారా 750 మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు.కొండపల్లి బొమ్మల ఎగుమతులకు చేయూత: కొండపల్లి బొమ్మల ఎగుమతులకు కేంద్రం సహకరిస్తోందని కేంద్ర వాణిజ్యశాఖ సహాయమంత్రి జితిన్ ప్రసాద తెలిపారు. మంగళవారం లోక్‌సభలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. బొమ్మలకు విలువ జోడించడం, అవసరమైన ముడిసరకు అందుబాటులో ఉంచడంతో పాటు ఉత్పత్తులను మరింత నాణ్యంగా, అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టు సురక్షితంగా తయారు చేయడానికి, అందంగా ప్యాక్ చేయడానికి చేయూత అందిస్తున్నట్లు చెప్పారు. కొనుగోలుదారులతోనూ లింకేజి ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

# భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయాలి

**అమరావతి:** భోగాపురంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 'అల్లూరి సీతారామరాజు అంత ర్జాతీయ విమా నాశ్రయం' ప్రారంభోత్సవానికి సర్వాంగ సుంద రంగా ముస్తాబైంది. ఆగస్టు 1వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ వి మానాశ్రయం అట్టహాసంగా ప్రారంభం కాను ంది. ఈ చారిత్రక ఘట్టాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికు మార్ ఉత్తరాంధ్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.భారీ జనసమీకరణపై దిశానిర్దేశం : ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో అధికార యంత్రాంగం, నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రారంభోత్సవ సభకు ఉమ్మడి జిల్లాల నుంచి లక్షలాది మంది ప్రజలు హాజరు కానున్నారని




మంత్రులు తెలిపారు. ఇంతపెద్ద ఎత్తున ప్రజలు రానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుం టున్నారు. ఇందులో భాగంగా మంత్రులు నారాయణ, రవికుమార్ వివిధ నియో జకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారు. జనసమీ కరణ, భద్రత, రవాణా ఏర్పాట్లపై స్థా నిక నేతలకు పలు కీలక సూచనలు చేశారు. భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. భోగాపు రంలో విమానాశ్రయం ఏర్పాటు కావడ ంలో ఆయన పాత్ర ఎంతో ఉందన్నారు. గతంలో అశోక్ గజపతిరాజు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే దీనికి అడుగులు పడ్డాయని ఆయన గుర్తు చేశారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం : గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో భోగాపురం విమానాశ్రయ పనులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రులు విమర్శించారు. అప్పట్లో పనులన్నీ నత్తనడకన సాగాయన్నారు. అయితే, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిస్థితి పూర్తిగా మారిందన్నారు. కూటమి రాకతో విమానాశ్రయ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి అయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు. విజయనగరం నగర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటోందని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఇప్పటి వరకు నగరంలో రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సౌకర్యాల కల్పన కోసం రూ. 36 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు ఆయన అధికారికంగా వెల్లడించారు.

# టీడీపీ నేతలు పార్టీ లైన్ దాటి మాట్లాడవద్దు:

**అమరావతి, జులై 29 :** టీడీపీ నేతలు కొంతమంది చేస్తున్న వ్యాఖ్యలతో కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. అందువల్ల నేతలు పార్టీ లైన్ దాటి మాట్లాడవద్దని ఆదేశించారు. ఎవరైనా గీత దాటితే మాత్రం చర్యలు చాలా కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. కూటమి ధర్మాన్ని అందరు



తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.ఈ విషయాన్ని అందరు దృష్టిలో పెట్టుకోవాలని దిశానిర్దేశం చేశారు. (బుధవారం) అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో మంత్రి నిమ్మల రామానాయుడు, పల్లా శ్రీనివాసరావు మీడియా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు.టీడీపీ నేత బోండా ఉమామహేశ్వరరావు ఇచ్చిన వివరణతో టీడీపీ హైకమాండ్ సంతృప్తి చెందిందని తెలిపారు. పార్టీ లైన్ దాటి మాట్లాడిన వారిపై చర్యలు మాత్రం తప్పవని హెచ్చరించారు. పార్టీ నియమావళికి అందరు కట్టుబడి ఉండాలని ఆదేశించారు. వైసీపీ నేతలతో టీడీపీ నేతలు ఎవరు వేదిక పంచుకోవద్దని హుకుం జారీ చేశారు. ఎక్కడైనా నివాళులు అర్పించాల్సి వేస్తే వెళ్లి రావాలని సూచించారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఈ విషయంలో చాలా సీరియస్‌గా ఉన్నారని తెలిపారు. అందరు ఈ విషయాన్ని లని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# ఖర్గే ఎం జేపీ నడ్డా- 'విద్యార్థులపై పోలీస్ చర్య' అంశంపై రాజ్యసభలో తీవ్ర వాగ్వాదం



**న్యూఢిల్లీ, జులై 29:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సం దర్భంగా రాజ్యసభలో అధికార, విపక్షాల మధ్య బుధవారం వాడివేడి చర్చ జరిగింది. నీట్ పేపర్ అక్రమాలపై గళమెత్తిన నిరసనకారులపై పోలీసు చర్యలకు సంబంధించిన అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, బీజేపీ నేత జేడీ నడ్డా మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.విద్యార్థుల నిరసనల్లో అనధికారికంగా జోక్యం చేసుకోవడం, విద్యార్థులపై లాఠీఛార్జ్? చేయడం లాంటి అంశాలను ఖర్గే రాజ్యసభలో లేవనెత్తారు. ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సభలో నినాదాల హోరులోనే మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, "నేను మిమ్మల్ని కోరుతున్నాను. అక్కడికి అనధికారికంగా వెళ్లిన వారికి శిక్ష పడాలి. వారు అసలు అక్కడికి ఎందుకు వెళ్లారు? వారికి ఎవరు ఆదేశాలు ఇచ్చారు?" అని ప్రశ్నించారు.ఖర్గే, అలాగే సపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్ ఆరోపణలపై జేపీ నడ్డా తీవ్రంగా ప్రతిస్పందించారు. ఆయన పోలీసు చర్యను సమర్థించారు. దీనిని ఒక సాధారణ శాంతిభద్రతల పరిస్థితిగా అభివర్ణించారు. "నా మిత్రుడు జాన్ బ్రిట్టాస్? చెప్పినదంతా చాలా సాధారణమైన శాంతిభద్రత పరిస్థితి అని మనం అర్థం చేసుకోవాలి. నేను ఒకప్పుడు విద్యార్థి నాయకుడిని. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) రోజుల్లో నన్ను క్లాస్‌రూమ్ నుంచే చాలా సార్లు అరెస్టు చేశారు" అని నడ్డా చెప్పారు."ఇది ఒక సాధారణ పరిస్థితి. ఒక విద్యార్థి నాయకుడు దీనిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే వారిపై పోలీసులు తగిన విధంగా చర్యలు తీసుకోవాలి. ఈ కేసుల్లో పోలీసులు ఆ ప్రకారమే వ్యవహరించాలి. ఈ కేసులో పోలీసులు ఆ ప్రకారమే వ్యవహరించారు. దీనిని కొందరు సంచలనం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది పోలీసులు చేపట్టే ఒక సాధారణ శాంతిభద్రతల చర్య మాత్రమే."- జేపీ నడ్డా, బీజేపీ నేతఈ సందర్భంగా, ఎమర్జెన్సీ సమయంలో తనకు ఎదురైన అనుభవాన్ని జేపీ నడ్డా గుర్తుచేసుకున్నారు. "రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉండాలనుకునే ఏ విద్యార్థి నాయకుడైనా దీనిని ఎదుర్కోవాలి. నేను కూడా ఒకటి కాదు, చాలా సార్లు దీనిని ఎదుర్కొన్నాను. ఎమర్జెన్సీ ఉన్నప్పుడు నన్ను క్లాస్ రూమ్? నుంచే నేరుగా అరెస్టు చేశారు. ఒకసారి కాదు రెండు సార్లు. కాబట్టి ఇది చాలా సాధారణ పరిస్థితి" అని ఆయన అన్నారు. ఈ అంశంపై తీవ్ర గందరగోళం ఏర్పడిన కారణంగా, రాజ్యసభ ఛైర్మన్? సభను వాయిదా వేశారు.బ్యాక్?గ్రౌండ్ ఇదే!నీట్-యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ కావడంలో

కాక్రోచ్ జనతాపార్టీ (సీజేపీ) దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టింది. వీరికి ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్?చుక్? మద్దతు ప్రకటించి, నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ధర్మేంద్ర ప్రధాన్?ను కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవి నుంచి తొలగించాలని, బలవన్మరణానికి పరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాదు విద్యార్థులపై నమోదు చేసి కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. కానీ మోదీ సర్కార్ దీనిపై స్పందించలేదు. ఈలోగా పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. దీనితో జులై 20న తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ, విద్యార్థులు, నిరసనకారులు జంతర్ మంతర్ నుంచి 'సంసద్ ఛలో' మార్చ్ నిర్వహించారు. పార్లమెంట్ వైపు వస్తున్న వారిని చెదరగొట్టడ –ానికి భద్రతా సిబ్బంది ప్రయత్నించారు. ఈ క్రమంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు లాఠీఛార్జ్, బాష్పవాయువులను ప్రయోగించారు. అక్కడి నుంచి నిరసనలు మరింత ఉద్ధృతం అయ్యాయి. నిరసనకారులకు కాంగ్రెస్, ఆప్? సహా వివిధ రాజకీయ పార్టీల నుంచి మద్దతు లభించింది. సినీ, క్రీడా ప్రముఖులు కూడా వారికి బాసటగా నిలిచారు. పరిస్థితి శృతిమించడంతో కేంద్రం దిగివచ్చింది. సీజేపీ ప్రతినిధులతో చర్చలు ప్రారంభించింది. ఇంకా ఈ చర్చలు కొనసాగుతుండగానే, ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. తరువాత కేంద్రం కూడా విద్యార్థుల డిమాండ్లు నెరవేర్చడానికి ఒప్పుకుంది. దీనితో 37 రోజుల పాటు సాగిన తమ నిరసనలను విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటించింది.విద్యార్థులకు ఇచ్చిన మాట ప్రకారం, కేంద్ర ప్రభుత్వం యాంటీ పేపర్ లీక్? బిల్లును ప్రవేశపెట్టింది. ఈ క్రమంలోనే జులై 20న విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసిన అంశం బుధవారం రాజ్యసభను కుదిపేసింది. ముఖ్య ంగా ఇండియా కూటమి నేతలు రాజ్యస భలో మాట్లాడుతూ, విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయడానికి కారణమైన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఖర్గే, జేపీ నడ్డాల మధ్య మాటల యుద్ధం జరిగింది.

## దేశంలో పెరిగిపోతున్న బిలియనీర్ల సంఖ్య.. ఏడాదిలో వంద కోట్లు సంపాదించిన 570 మంది



**న్యూఢిల్లీ, జులై 29:** భారత దేశంలో ధనవంతుల సంఖ్య భారీగా పెరిగిపోతోంది. ముఖ్యంగా ఏడాదికి కనీసం వంద కోట్ల రూపాయలు సంపాదించే వారి సంఖ్య పెరిగిపోతున్నట్లు కేంద్రం తాజాగా వెల్లడించింది. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో దేశంలో 576 మంది రూ.100 కోట్లు సంపాదించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సోమవారం పార్లమెంట్‌లో వెల్లడించింది. ఇది అంతకముందు ఏడాది.. అంటే 2024-25లో 415 మందిగా ఉండేది. అంటే ఒక్క ఏడాదిలోనే వంద కోట్ల రూపాయలు సంపాదించే వారి సంఖ్య 150 మందికిపైగా పెరిగింది.ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తరపున మంత్రి పంకజ్ చౌదరి పార్లమెంట్‌లో వెల్లడించారు. పన్ను చెల్లింపు వివరాల ఆధారంగా కేంద్రం ఈ వివరాలు ప్రకటించింది. దేశంలో బిలియనీర్ల (రూ.100 కోట్లు ఆదాయం కలిగిన వారు) సంఖ్య పెరిగిపోతున్నట్లు తెలిపింది. గతంలో ఈ సంఖ్య చాలా తక్కువగా ఉండేది. ఐదేళ్లక్రితం.. అంటే 2021-2022లో బిలియనీర్ల సంఖ్య 142 మాత్రమే. అంటే, ఐదేళ్లలో బిలియనీర్ల సంఖ్య 300 శాతం పెరిగింది. 2022-2023లో 301 మంది, 2023-2024లో 284 మంది ఏడాదికి రూ.100 కోట్లు సంపాదించారు. అయితే, ప్రభుత్వం వద్ద బిలియనీర్లు అంటే ప్రత్యేకమైన నిర్వచనం అంటూ ఏదీ లేదని కేంద్రం తెలిపింది. రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ డబ్బులు సంపాదిస్తూ, ఇన్‌కంట్యాక్స్ చెల్లించే వారి వివరాల ఆధారంగా ఈ డాటా విడుదల చేసినట్లు కేంద్రం తెలిపింది.ఇదే సమయంలో ఆర్థిక అసమానతల్ని తొలగించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. వివిధ రకాల పన్నులు విధించడంతోపాటు సంక్షేమ కార్యక్రమాల్ని కూడా చేపడుతున్నట్లు వివరించింది. అత్యధికంగా సంపాదించేవారిపై అదనపు సర్‌ఛార్జ్ వసూలు చేస్తున్నామని, మధ్యస్థాయి సంపాదన ఉన్నవారికి సాధారణ పన్నులే విధిస్తున్నామని కేంద్రం ప్రకటించింది.

## భారత్, చైనాపై 100 శాతం సుంకాలు




**న్యూఢిల్లీ, జులై 29:**రష్యాపై మరింత కఠిన ఆర్థిక ఆంక్షలు విధించే కీలక బిల్లుకు అమెరికా సెనెట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లు అమల్లోకి వస్తే, రష్యా నుంచి భారీగా చమురు, సహజ వాయువు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా వంటి దేశాలపై 100 శాతం వరకు దిగుమతి సుంకాలు విధించే అధికారం అమెరికా అధ్యక్షుడికి లభించనుంది .ఈ బిల్లును దివంగత సెనెటర్ లిండ్సే గ్రాహమ్, డెమోక్రటిక్ సెనెటర్ రిచర్డ్ బ్లూమెంటాల్ కలిసి రూపొందించారు. సెనెట్‌లో జరిగిన ఓటింగ్‌లో బిల్లుకు 86-12 ఓట్లతో మద్దతు లభించింది. అయితే ఇది ఇంకా పూర్తిస్థాయి చట్టం కాలేదు. సెనెట్‌లో మ రిన్ని దశలు పూర్తి చేసిన తర్వాత ప్రతినిధుల సభ ఆమోదం పొందాలి. అనంతరం అధ్యక్షుడి సంతకం జరిగితే ఇది చట్టంగా మారుతుంది ప్రస్తుతం రష్యా నుంచి భారత్ గణనీయంగా ముడి చమురు దిగుమతి చేసుకుంటోంది. కొత్త బిల్లు ప్రకారం, రష్యా నుంచి ఇంధన కొనుగోళు కొనసాగించే ప్రధాన దేశాలపై గరిష్ఠంగా 100 శాతం టారిఫ్‌లు విధించే అవకాశం ఉంటుంది. అయితే ఈ టారిఫ్‌లను ఎప్పుడు, ఏ దేశంపై, ఎంత మేరకు అమలు చేయాలన్న తుది నిర్ణయం అమెరికా అధ్యక్షుడి పరిధిలో ఉంటుంది రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ఆర్థిక ఆదాయాన్ని తగ్గించి మాస్కోపై మరింత ఒత్తిడి తీసుకురావాలని అమెరికా చట్టసభ్యులు భావిస్తున్నారు. ఈ బిల్లులో రష్యాతో పాటు ఇరాన్‌పై కూడా అద నపు ఆంక్షలకు సంబంధించిన నిబంధనలు ఉన్నాయి.

## స్మగ్లింగ్, చొరబాట్లను అడ్డుకునేందుకు కీలక నిర్ణయం




**న్యూఢిల్లీ, జులై 29:**దేశ భద్రతను పటిష్టం చేయడానికి, అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి రాజస్థాన్‌లోని జైసల్మేర్ జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. జైసల్మేర్ జిల్లాలోని భారత్-పాకిస్థాన్ అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఉన్న ప్రాంతాల్లో రాత్రిపూట రాకపోకలపై ఆంక్షలను నవంబర్ 30 వరకు పొడిగించింది. అంతర్జా తీయ సరిహద్దు ఉన్న 5 కిలోమీటర్ల పరిధిలో రాత్రి వేళల్లో ముందస్తు అనుమతి లేకుండా తిర గడం, సంచరించడంపై నిషేధం విధించింది. ఈ మేరకు జైసల్మేర్ జిల్లా కలెక్టర్ అనుపమ జోర్వాల్ ఉత్తర్వు జారీ చేశారు.సాయంత్రం 6- ఉదయం 7వరకు రాకపోకలపై ఆంక్షలుస్మ గ్లింగ్, చొరబాటు, ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడానికి జైసల్మేర్ జిల్లాలోని సరిహద్దు ప్రాంతంలో ఈ ఆంక్షలు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు అమల్లో ఉంటా యని జిల్లా అధికారులు తెలిపారు. ప్రజా భద్రత, శాంతి భద్రతలు, జాతీయ భద్రతకు సంబంధించిన ఆందోళనల దృష్ట్యా భారతీయ నాగరిక్ సురక్షా సంహిత- 2023లోని సెక్షన్ 163 కింద ఈ ఆంక్షల పొడిగింపు జరిగిందని వెల్లడించారు. సరిహద్దు ప్రాంతాల ప్రజలు ఈ ఉత్తర్వును కచ్చితంగా పాటించాలని అన్నారు. బార్డర్‌లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, కార్యకలాపాలు జరిగినా వెంటనే పోలీసుల కుగానీ, సరిహద్దు భద్రతా దళం లేదా స్థానిక అధికారులకు వెంటనే తెలియజేయాలని పిలుపునిచ్చారు.పాకిస్థానీ సిమ్ కార్డులపై నిషేధంఅలాగే ఇండో-పాక్ బార్డర్‌లో పాకిస్థానీ స్థానిక సిమ్ కార్డుల వాడకంపై ఉన్న నిషేధాన్ని కూడా నవంబర్ 30 వరకు పొడిగించినట్లు జైసల్మేర్ జిల్లా అధికారులు స్పష్టం చేశారు. సరిహద్దుకు అవతలి వైపు పాకిస్థాన్‌లో ఉన్న మొబైల్ టవర్లు తరచుగా భారత భూభాగంలోకి 3-4 కిలోమీటర్ల వరకు నెట్‌వర్క్ కవరేజీని అందిస్తాయని వివరించారు. దీనివల్ల పాక్ సిమ్ కార్డుల ద్వారా కమ్యూనికేషన్ సాధ్యమవు తుందని, ఇది దేశ జాతీయ భద్రతకు తీవ్ర ముప్పును కలిగిస్తుందని తెలిపారు. అందుకే భద్రత, దుర్వి నియోగాన్ని నివారించడానికి చట్టపరమైన నిబంధనల కింద పాకిస్థానీ స్థానిక సిమ్ కార్డుల వాడకాన్ని నిషేధించామని చెప్పారు. ఈ ఉత్తర్వును ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు.పీఓకేలో ఆందోళన వేళ బార్డర్‌లో ఆంక్షలుకాగా, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అక్కడ శాసనసభ ఎన్నికల సమయంలో భారీ హింస చెలరేగింది. ఈ హింసలో నిషిద్ధ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీకి చెందిన 14 మంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే పదుల మంది బార్డర్‌లో రాత్రివేళల్లో రాకపోకలపై ఉన్న ఆంక్షలను జైసల్మేర్ జిల్లా యంత్రాంగం ఈ ఏడాది నవంబరు 30 వరకు పొడిగించడం గమనార్హం.బీటలు వారిన భారత్, పాక్ సంబంధాలుఅయితే భారత్, పాకిస్థాన్ మధ్య ఇటీవల కాలంలో సంబంధాలు అంత బాగాలేవు. అందుకు ప్రధాన కారణం గతేడాది జరిగిన పహల్గాం ఉగ్రదాడే. ఈ ముష్కర దాడిలో 26 మంది అమాయక భారతీయ పర్యాటకులు మరణించారు. దీంతో ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్, పీఓకేలో తలదాచుకుంటున్న వంద మందికిపైగా టెర్రరిస్టులకు మట్టుబెట్టింది. పాక్ చేసిన దాడి ప్రయత్నాలను సమర్థవంతంగా తిప్పికొట్టింది. దాయాది దేశ క్షిపణులు, డ్రోన్లు నెలకూల్చింది. అలాగే శత్రు దేశ సైనిక స్థావరాలను ధ్వంసం చేసింది. పాక్‌తో జరిగిన భీకర యుద్ధంలో భారత్ పైచేయి సాధించింది. దీంతో ఆఖరికి దాయాది దేశం భారత్‌తో యుద్ధం ముగింపునకు ముందుకొచ్చింది.సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతమ దేశ పర్యాటకులపై దాడికి పాల్పడిన పాక్‌కు బుద్ధి చెప్పేందుకు సింధూ జలాల ఒప్పందాన్ని కూడా నిలిపివేసింది భారత్. ఈ నిర్ణయం అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. ఈ డీల్‌ను ఏకపక్షంగా నిలిపివేయడం సాధ్యమా అనే ప్రశ్నలు తలెత్తినా, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న దేశంతో సాధారణ సహకారం కొనసాగించడం సాధ్యం కాదని భారత్ వెల్లడించింది. జాతీయ భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యమని పేర్కొంది. పలుమార్లు ఐరాస వేదికగా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది.

## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్



**న్యూఢిల్లీ, జులై 29:** యాంటీ పేపర్ లీక్ చట్ట సవరణ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. 'వుయ్ వాంట్ జస్టిస్' అనే విపక్షాల నినాదాల మధ్య మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. బిల్లును జేపీసీకి పంపాలని కొందరు ఎంపీలు డిమాండ్ చేసినా, వారు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను గురువారానికి వాయిదా వేశారు. పేపర్ లీక్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి బిల్లులో నిబంధనలు రూపొందించామని తెలిపింది. రాహుల్‌గాంధీ జితేంద్రసింగ్‌అంతకుముందు పీఎం వో సహాయమంత్రి జితేంద్రసింగ్ యాంటీ పేపర్ లీక్ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం ఇచ్చారు. చర్చ సందర్భంగా విపక్షాలు చేసిన ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. ఇప్పటివరకు 152 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయన్న కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ ఆరోపణలకు ఆధారమే లేదని అన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని జితేంద్రసింగ్ అన్నారు. రాహుల్ వ్యాఖ్యలు చూస్తే సభా సంప్రదా యాలపై ఆయనకు అవగాహన లేదని రుజు వవుతోందన్నారు. రాహుల్‌గాంధీ అప్రజా స్వామిక భాష వాడారని దుయ్యబ ట్టారు."ప్రతిపక్షాలను చూస్తుంటే ఈ దృశ్యం చాలా నిరాశ కలిగించేలా ఉంది. ఇంతటి ముఖ్యమైన బిల్లుపై చర్చ జరుగుతున్నప్పుడు ప్రధాని మోదీ చిత్తశుద్ధితో, ఎంతో సున్నితత్వ ంతో ఈ బిల్లును సభలోకి తీసుకొచ్చినప్పుడు సీరియస్‌గా చర్చించి, సలహాలు ఇవ్వడానికి బదులు రాజకీయం చేసేందుకు ప్రయత్ని స్తు న్నారు. ప్రతిపక్ష నేత ప్రవర్తన చూసి నేను ఆశ్చ ర్యపోతున్నా ను. రాహుల్ గాంధీ అప్రజాస్వామిక భాష వాడారు. ఆయన వాడిన పదాలు సభా సంప్రదాయాలకు విరుద్ధమైనవి. అంతేకాదు అది ఎంతటి అన్‌పార్లమెం టరీ పదమంటే ఆ పదాన్ని నేను నా నోటితో ఉచ్చరించలేను. ఒకవేళ ఏ వ్యక్తైనా లేదా గౌరవసభ్యుడైనా తనను తాను 'ఇడియట్' అనుకున్నప్పటికీ, ఆ పదాన్ని ఇక్కడ వాడకూడదు. సభ వెలుపల వెళ్లి అనవచ్చు కానీ, సభలో అనటానికి వీల్లేదు. ప్రతిపక్ష నేతకు ఇలాంటి పార్లమెంటరీ నిబంధనల గురించి అవగాహన లేకపోవడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది."---జితేంద్రసింగ్, పీఎంవో సహాయ మంత్రికాల్పుల ఆదేశాలను మంత్రి ఇవ్వరు- మేజిస్ట్రేట్ ఇస్తారు: జితేంద్రసింగ్‌కాల్పుల ఆదేశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను జితేంద్ర సింగ్? ఖండించారు. "కాల్పుల ఆదేశాలను మంత్రి ఇవ్వరు మేజిస్ట్రేట్ ఇస్తారు. అసలు కాల్పులు జరగనే లేదు. బాష్పవాయువు ప్రయోగించారు. కాల్పులు జరగకపోతే ఆదేశాలు ఇచ్చారనే మాటకు అర్థం లేదు. హోంమంత్రి విదేశాలకు వెళ్లారని ఆరోపణలు చేస్తున్నారు. హోంమంత్రి విదేశాలకు వెళ్లినట్లు మాకెలాంటి సమాచారం లేదు. అవాస్తవాలు చెప్పి సభ నుంచి వెళ్లడం బాధ్యతాయుతం కాదు. ప్రధాని నివాసం ముందు బైఠాయించి నిరసన తెలపడం సమంజసం కాదు. ప్రధాని నివాసం ముందు నిరసన సముచితం కాదని చెప్పినా పట్టించుకోలేదు. 150 సార్లు పేపర్లు లీక్ అయ్యాయని ప్రియాంక గాంధీ ఆరోపించారు. అన్నిసార్లు పేపర్ లీక్ అయ్యాయనేందుకు ఎలాంటి ఆధారాలు లేవు. 150 సార్లు పేపర్ లీక్ వల్ల 750 కోట్ల విద్యార్థులపై ప్రభావం పడిందన్నారు. దేశ జనాభాను ప్రపంచ జనాభాతో పోల్చి ప్రియాంక చెప్పారు. ఎన్‌డీఏ హయాంలో 30 శాతం మేర ఉన్నత విద్యాలయాలు పెరిగాయి. ఎన్‌డీఏ హ యాంలో 763 యూనివర్సిటీల నుంచి 1293కి పెంచాం." అని జితేంద్ర సింగ్ అన్నారు.

## 'వందేమాతరం' సవరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం.



**న్యూఢిల్లీ, జులై 29:** జాతీయ గేయం 'వందేమాతరం' గౌరవాన్ని కాపాడేందుకు ఉద్దేశించిన కీలక బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ నెల 24వ తేదీన ఎగువసభలో ఈ బిల్లును ప్రవేశపెట్ట గా.. (బుధవారం) సుదీర్ఘ చర్చ అనంతరం సభ ఆమోదముద్ర వేసింది. ఇకపై వందేమాతరాన్ని అవమానిం చినా, లేదా ఎవరైనా ఆలపిస్తున్న సమయంలో ఉద్దేశపూర్వకంగా ఆటంకం కలిగించినా దాన్ని చట్టప్రకార ం తీవ్ర నేరంగా పరిగణించేలా చట్టం చేయనున్నారు. వందేమాతరం బిల్లులో భాగంగా చరిత్రాత్మక 'ది ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ ఆనర్ యాక్ట్ - 1971' (జాతీయ గౌరవానికి భంగం కలిగించే నిరోధక చట్టం)లో కీలక సవరణలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం భారత జాతీయ గీతమైన 'జనగణమన'కు ఎలాంటి చట్టపరమైన రక్షణలు అమల్లో ఉన్నాయో.. అవే అత్యున్నత రక్షణలను జాతీయ గేయమైన వందేమాతరానికి కూడా వర్తింపజేయడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం స్పష్టం చేసింది.

## మాజీ ప్రభుత్వ బస్సు డ్రైవర్ ఇంట్లో సోదాలు.. కోట్లాది నగదు, కిలోల బంగారం లభ్యం

**కోల్‌కతా:** మాజీ ప్రభుత్వ బస్సు డ్రైవర్ ఇంట్లో సోదాలు చేసిన అధికారులు షాక్ అయ్యారు. కోట్లాది నగదు, కిలోల బంగారం లభించాయి. ఈ నేపథ్యంలో నోట్ల లెక్కింపు మెషిన్‌తో ఆ డబ్బును లెక్కిస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని బీర్భూమ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ బస్సు డ్రైవర్‌గా మినార్ మోండల్ పని చేశాడు. కొన్నేళ్ల కిందట డ్రైవర్ ఉద్యోగాన్ని వీడాడు. బంధువైన స్థానిక వ్యాపారి టులు మోండల్ రాళ్ల వ్యాపారంలో సహాయం చేశాడు. ఆ తర్వాత సొంతంగా రాళ్ల వ్యాపారం చేస్తున్నాడు.కాగా, మినార్ మోండల్ అక్రమ సంపాదన, ఆస్తులపై పోలీసులు నిఘా పెట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం అతడి ఇంట్లో సోదాలు చేశారు. రూ.5 కోట్లకు పైగా డబ్బు, 15 కిలోల తెప్పించి ఆ డబ్బును లెక్కిస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఖచ్చితమైన మొత్తం ఎంత అన్నది తెలుస్తుందని చెప్పారు.నివాసం బయట భారీగా పోలీసులను మోహరించారు.

## మనం జీవించినా.. మరణించినా దేశం కోసమే'.



**న్యూఢిల్లీ, జులై 29:** రాజ్యసభలో దేశభక్తి, 'వందేమాతరం' విశిష్టతపై టీడీపీ ఎంపీ చింతకాయల విజయ్ ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. రాజ్యసభ సమావేశాలలో భాగంగా 'నేషనల్ ఆనర్ అమెండ్‌మెంట్ బిల్లు'పై విజయ్ మాట్లాడుతూ.. ఈ క్షణం కేవలం ఓ వ్యక్తికి సంబంధించినది కాదని, ప్రజల నమ్మకానికి ప్రతీక అని అన్నారు. భారత ప్రజాస్వామ్య శక్తికి, జాతీయ ఆత్మను ప్రతిబింబించే 'వందేమా తరం' స్వరానికి ప్రతీకగా నిలిచే సందర్భమని అని పేర్కొన్నారు. ?భారతదేశం కేవలం ఒక భౌగోళిక ప్రాంతం కాదని.. ఇది ఒక సజీవమైన సాంస్కృతిక వారసత్వమని అభివర్ణించారు. ఇది వందన, అభినందన, అర్పణ, తర్పణ భూమి అని ఉద్ఘాటించారు. దేశంలో పారే ప్రతి నది గంగతో.. ప్రతి రాయి శంకరునితో సమానమని పేర్కొన్నారు. 'మనం జీవించినా, మరణించినా ఈ దేశం కోసమే... చివరికి మన అస్థికలు గంగాజలంలో కొట్టుకుపోతున్నప్పుడు ఎవరు చెవిపెట్టి విన్నా 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' అనే శబ్దాలే వినిపిస్తాయి' అని అన్నారు.?దేశ స్వాతంత్ర్య పోరాటంలో 'వందేమాతరం' తెచ్చిన స్ఫూర్తిని, త్యాగాలను ఈ సందర్భంగా ఎంపీ విజయ్ గుర్తు చేసుకున్నారు. 1875లో బంకించంద్ర ఛటర్జీ రూపొందించిన 'వందేమాతరం' అనే రెండు పదాలు కోట్లాది మందిలో దేశభక్తిని రగిలించాయని అన్నారు. 1908లో కేవలం 18 సంవత్సరాల వయస్సులోనే ఖుదీరామ్ బోస్ ఉరికంభాన్ని ఎక్కుతూ 'వందేమాతరం' అని గర్జించారని గుర్తుచేశారు. అలాగే కాలాపానీ సెల్యులార్ జైలులో వీర్ సావర్కర్ క్రూరమైన చిత్రహింసలను తట్టుకుంటూ 'వందేమాతరం' .